# 21వ పాఠం
# అల్లాహ్‌ను తప్ప ఇతరుల సహాయం అర్థించటం కూడా షిర్కే

మహోన్నతుడగు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

**“అల్లాహ్‌ను వదలిపెట్టి నీకు ఎలాంటి లాభాన్నిగానీ, కీడునుగానీ కలిగించలేని దానిని నువ్వు ఆరాధించకు. ఒకవేళ అలాంటి పని చేశావంటే నువ్వు కూడా దుర్మార్గుల్లో ఒకడివవుతావు”(అని హెచ్చరించబడింది). ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదైనా బాధకు గురి చేస్తే ఆయన తప్ప మరొకరెవరూ దానిని దూరం చేయలేరు. ఒకవేళ ఆయన నీకు ఏదైనా మేలు చెయ్యగోరితే ఆయన కృపను అడ్డుకునేవారు కూడా ఎవరూలేరు. ఆయన తన కృపను తన దాసులలో తాను కోరిన వారిపై కురిపిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కనికరించేవాడు”**

***(ఖుర్ఆన్ 10 : 106, 107)***

**“మీరు అల్లాహ్‌ను వదలి ఈ విగ్రహాలను పూజిస్తున్నారే! మీ అంతట మీరు అసత్యాలను అల్లుతున్నారు. వినండి! అల్లాహ్‌ను కాదని మీరు వేటినయితే పూజిస్తున్నారో, మీకు ఉపాధిని సమకూర్చే అధికారం వాటికిలేదు. కాబట్టి జీవనోపాధి కోసం మీరు అల్లాహ్ సమక్షంలోనే అర్థించండి. ఆయన్ను మాత్రమే ఆరాధించండి. ఆయనకే కృతజ్ఞతలు చెల్లించండి. ఎట్టకేలకు మీరు ఆయన వద్దకే మరలించబడతారు.”*(ఖుర్ఆన్ 29 : 17)***

**“అల్లాహ్‌ను వదలి ప్రళయదినం వరకూ తన మొరను ఆమోదిం**

https://teluguislam.net

**చలేని వారిని, పైగా తను మొరపెట్టుకున్న సంగతి కూడా తెలియని వారిని మొరపెట్టుకునే వానికన్నా పెద్ద మార్గభ్రష్టుడు ఎవడుంటాడు? మానవులంతా సమీకరించబడినప్పుడు (ఎవరైతే పూజింపబడుతున్నారో) వారు వారికి (తమ భక్తులకు) శత్రువులై పోతారు. వీళ్ళ పూజాపునస్కారాలను కూడా వాళ్లు త్రోసిపుచ్చుతారు."**

***(ఖుర్‌ఆన్ 46 : 5,6)***

**"కలత చెందినవాడు మొరపెట్టుకున్నప్పుడు, అతని మొరను ఆలకించి, అతని వ్యాకులతను దూరం చేసేవాడెవడు? మిమ్మల్ని భూమికి ప్రతినిధులుగా చేసేవాడెవడు? ఏమిటీ, అల్లాహ్‌తోపాటు మరో ఆరాధ్య దేవుడు కూడా ఉన్నాడా? మీరు మాత్రం గుణపాఠం గ్రహించేది బహు తక్కువ.** ***(ఖుర్‌ఆన్ 27 : 62)***

దైవప్రవక్త (సఅసం) కాలంలో ఒక కపట విశ్వాసి తన కపట చేష్టలతో ముస్లిములను కష్టపెట్టేవాడు. కొంతమంది సహచరులు ఈ విషయం గురించి దైవప్రవక్త(స)కు మొరపెట్టుకుందామని కూడబలుక్కుని ప్రవక్త (స) సన్నిధికి వెళ్ళారు. అప్పుడు దైవప్రవక్త (స) వారినుద్దేశించి ఇలా ఉద్బోధించారు: "చూడండి! సహాయం కొరకు నన్ను మొరపెట్టుకోకూడదు. మీకు సహాయం చేసేవాడు అల్లాహ్ మాత్రమే. కాబట్టి సహాయం కొరకు ఆయన్నే మొరపెట్టుకోండి." (తబ్రానీ)

అల్లాహ్ ఇలా అంటున్నాడు:

**(ఓ ప్రవక్తా!) నా దాసులు నా గురించి నిన్ను అడిగితే, నేను (వారికి) అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను ఎప్పుడు పిలిచినా నేను అతని పిలుపును ఆలకించి ఆమోదిస్తానని**

https://teluguislam.net

**(నువ్వు వారికి చెప్పు). కాబట్టి వారు కూడా నా ఆదేశాన్ని శిరసా వహించాలి, నన్ను విశ్వసించాలి (ఈ విషయం నీవు వారికి తెలియజేయి). తద్వారానే వారు సన్మార్గ భాగ్యం పొందగల్గుతారు.**
***(ఖుర్‌ఆన్ 2:186)***

మరోచోట ఖుర్‌ఆన్‌లో ఇలా చెప్పబడింది:

**మరి మీ ప్రభువు (అల్లాహ్‌) ఏమంటున్నాడంటే, "మీరు నన్నే ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను ఆమోదిస్తాను. నా దాస్యం పట్ల గర్వాహంకారం ప్రదర్శించేవారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశించటం తథ్యం."** ***(ఖుర్‌ఆన్ 40 : 60)***

## ఈ పాఠంలోని ప్రధానాంశాలు

- అల్లాహ్‌ను తప్ప వేరితరులను మొరపెట్టుకోవటం పెద్ద షిర్క్‌గా పరిగణించబడుతుంది.
- ఎంతటి పుణ్యపురుషుడైనా సరే, ఒకవేళ అతనే గనక అల్లాహ్‌ను వదలి వేరితరులను సహాయం కొరకు అర్థిస్తే అతను దుర్మార్గుల్లో చేరిపోతాడు.
- అల్లాహ్‌ను కాదని వేరొకరిని మొరపెట్టుకోవటమంటే అల్లాహ్‌ పట్ల అవిశ్వాస ధోరణిని, ధిక్కార వైఖరిని అవలంబించటమే.
- ఉపాధి కొరకు అల్లాహ్‌ను తప్ప వేరొకరిని అడగరాదు. స్వర్గం కొరకు ఏ విధంగానైతే అల్లాహ్‌ను తప్ప వేరొకరిని అర్థించరో అదే విధంగా జీవనోపాధి కోసం కూడా అల్లాహ్‌ను తప్ప వేరొకరిని అర్థించకూడదు.
- అల్లాహ్‌ను వదలి వేరొకరిని కష్టాలు తీర్చుమని మొరపెట్టుకునే వానికన్నా పరమ మార్గభ్రష్టుడు లేడు.

https://teluguislam.net

- అల్లాహ్‌ను కాదని ఇతరులను మొరపెట్టుకునే వారికి ఒక విషయం తెలిసిరావాలి. అదేమంటే తాము ఎవరినైతే మొరపెట్టుకుంటున్నారో వారికి ప్రజలు తమను మొక్కుకుంటున్నారన్న సంగతి కూడా తెలీదు. పైగా వారు ప్రళయ దినాన తమను మొరపెట్టుకున్న వారికి శత్రువులైపోతారు. "అల్లాహ్‌ను వదలి వేరొకరిని మొరపెట్టుకునే వానికన్నా పరమ మార్గభ్రష్టుడు లేడు" అని చెప్పబడింది అందుకే.
- అల్లాహ్‌ను కాదని వేరితరులను మొరపెట్టుకోవటమంటే, ఒక రకంగా వారిని పూజించటమే. ఎందుకంటే దుఆ చేయటం, అర్థించటం, మొరపెట్టుకోవటం వంటివన్నీ ఆరాధనలో అంతర్భాగమే.
- గమనార్హమైన మరో ముఖ్య విషయం ఏమిటంటే; విగ్రహారాధకులు సయితం విపత్కర పరిస్థితులలో తమ చిల్లర దేవుళ్ళను వదిలేసి గొప్పవాడైన అల్లాహ్ వైపునకే మరలుతారు. గండం నుంచి గట్టెక్కించమని అల్లాహ్‌ను దీనతి దీనంగా ప్రార్థిస్తారు.

## మోడల్ ప్రశ్నలు

1) అల్లాహ్‌ను మాత్రమే సహాయం అర్థించాలి. దీనికి సంబంధించిన ఖుర్ఆన్ వాక్యాలు వ్రాయండి.
2) అల్లాహ్‌ను కాకుండా వేరొకరి ముందు ఎందుకు మొరపెట్టుకోకూడదు?

### ఖాళీలు

1) మనకు సహాయం చేసేవాడు................. మాత్రమే.
2) అల్లాహ్ దాసుడికి అత్యంత......... లో ఉన్నాడు.

https://teluguislam.net